RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 126 | జూన్ 05 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 126 | JUN 05 Fryday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పచ్చ జెండా రంగం

2

## మానవ అక్రమ రవాణా నిరోధమే లక్ష్యం

- సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దేశంలో పిల్లల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు, సరోగసీ మరియు ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ కేసులో కోర్టుకు సహాయకారిగా (అమికస్ క్యూరీగా) వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది అపర్ణా భట్ సమర్పించిన నివేదికను, ఆమె చేసిన కీలక సూచనలను అత్యున్నత న్యాయస్థానం పరిశీలించింది. చిన్నారుల మరియు మానవ అక్రమ రవాణాను

మిగతా 2వ పేజీలో..

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు



**ప్రాజెక్టు పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**

**మక్తల్ జనసంఘర్షణ**

మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భీమా, కృష్ణా నదులపై నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు గురువారం నాడు ముఖ్యమంత్రి బెంగళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,

మిగతా 2వ పేజీలో..

# కేరళాకు నైరుతి రుతుపవనాలు

**తెలుగు రాష్ట్రాల్లో చల్లబడ్డ వాతావరణ.. అక్కడక్కడ వర్షాలు**



**హైదరాబాద్ జనసంఘర్షణ**

భానుడి భగభగలు, కరుడుగట్టిన ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒక చల్లని కబురు అందించింది. దేశంలోకి నైరుతి రుతుపవనాలు అధికారికంగా ప్రవేశించాయి. గురువారం నాడు ఇవి కేరళ తీరాన్ని తాకడంతో ఆ రాష్ట్రంలోని పలు తీర ప్రాంతాలలో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. కేరళ నుంచి ఇవి క్రమంగా తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించనున్నాయి. ఈ నేపథ్యంలో మరో వారం రోజుల్లోనే ఈ నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి కూడా ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. సాధారణంగా జూన్ 1 నాటికే కేరళను తాకాల్సిన రుతుపవనాలు, గత ఏడాదితో పోలిస్తే ఈసారి కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీనే ఇవి కేరళ తీరానికి చేరుకుంటాయని ఐఎండీ మొదట అంచనా వేసినప్పటికీ, ఎల్‌నినో ప్రభావం వల్ల ఆ అంచనాలు మారిపోయి ప్రవేశం ఆలస్యమైంది. ప్రస్తుతం రుతుపవనాల ప్రభావంతో కేరళలోని అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో వాతావరణ శాఖ అక్కడ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వీటి ప్రభావంతో పొరుగున ఉన్న తమిళనాడులోని సుమారు 15 జిల్లాల్లో కూడా రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. అయితే ఎల్‌నినో పరిస్థితులు ఇంకా ఆవిర్భవిస్తుండటం వల్ల ఈ ఏడాది జూన్ నుండి సెప్టెంబర్ వరకు సాగే నైరుతి రుతుపవన కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే ప్రమాదం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటు వర్షపాతంతో పోలిస్తే ఈ సీజన్‌లో కేవలం 90 శాతం వర్షం మాత్రమే కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

మిగతా 2వ పేజీలో..

## దేశానికి యువతే ప్రాణం

- జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకులను తీర్చిదిద్దుతా
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి జనసంఘర్షణ**

రాజకీయాల్లో యువత పాత్ర ఎంతో కీలకమైనదని, దేశానికి వారే ప్రాణాధారమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రయాణంలో యువత అందించిన మద్దతును స్మరించుకుంటూ ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఒక సుదీర్ఘమైన సందేశాన్ని పంచుకున్నారు. దేశభక్తి, నిజాయితీ కలిగిన చైతన్యవంతమైన యువ నాయకత్వాన్ని తీర్చిదిద్దే బాధ్యతను తాను పూర్తిగా తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేశారు. తన గత రాజకీయ అనుభవాలను గుర్తుచేసుకుంటూ, 2008లో ప్రజారాజ్యం పార్టీ (పీఆర్‌పీ) యువజన విభాగమైన 'యువరాజ్యం' కోసం ఒక పటిష్ఠమైన యువజన విభాగాన్ని నిర్మించాలని ప్రణాళికలు రచించినట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.

మిగతా 2వ పేజీలో..

## ఇండియా కూటమికి భారీ షాక్

**జూన్ 8 భేటీని బహిష్కరించిన డీఎంకే**

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం చోటు చేసుకున్న ఊహించని రాజకీయ పరిణామాల నేపథ్యంలో జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న డీఎంకే ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. జూన్ 8వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో

మిగతా 2వ పేజీలో..

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం భూముల ధరల పెంపు

**నేటి నుంచే కొత్త రేట్లు అమల్లోకి - మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్ జనసంఘర్షణ**

తెలంగాణలో మార్కెట్ విలువ ప్రకారం భూముల ధరలు శుక్రవారం నుండి పెరుగుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2వ పేజీలో..

## ఢిల్లీ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8మంది మృతి



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల 'ఫ్లోరిష్ స్టే' రెస్టారెంట్ లేదా హోటల్‌లో బుధవారం ఉదయం 8:30 గంటల సమయంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులలో గురుగ్రామ్‌కు చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ వివేక్ అగర్వాల్ కుటుంబ సభ్యులు ఎనిమిది మంది ఉండటం తీవ్ర శోకసంద్రాన్ని నింపింది. మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్ (80)ను పరామర్శించేందుకు ఈ కుటుంబం ఢిల్లీ వచ్చింది. వారు బస చేసిన

మిగతా 2వ పేజీలో..

# కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

**మొదటిపేజీ తరువాయి..**
దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరిలకు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టుల ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదించిన బ్యారేజీ పనుల పురోగతికి సంబంధించిన వివరాలను, ప్లాన్ మ్యాప్‌లను ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి వివరంగా తెలియజేశారు.
ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్-1 పనులను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్యాకేజ్-1 పరిధిలో జరుగుతున్న పంప్ హౌస్ పనులు ప్రస్తుతం ఎంత శాతం పూర్తయ్యాయనే వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన కాంక్రీటు పనులను వెంటనే ప్రారంభించి, ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్, చీఫ్ ఇంజనీరు ఏ. సత్యనారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వ్యాల్యూ ప్రకారం
# భూముల ధరల పెంపు

**మొదటిపేజీ తరువాయి..** వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాంతాన్ని బట్టి భూముల ధరలు 50 శాతం నుండి 100 శాతం వరకు పెరుగుతాయని, ముఖ్యంగా ప్రైమ్ ఏరియాల్లో ఈ పెంపు 100 శాతంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు రూ.1200 కోట్ల నుండి రూ.1400 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. అయితే శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఖాజాగూడ వంటి ఇప్పటికే అత్యధిక ధరలు ఉన్న (హయ్యర్ సైడ్) ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. భూముల విలువ పెరగడం వల్ల భవిష్యత్తులో భూసేకరణ సమయంలో ప్రభుత్వానికి కొంత ఆర్థిక భారం పడినప్పటికీ, రైతులకు మాత్రం భారీగా లబ్ధి చేకూరుతుందని, ప్రస్తుతం ఇన్నర్ సైడ్ ప్రాంతాలలో ఎకరం కనీస విలువ రూ.15 లక్షలుగా ఉందని పేర్కొన్నారు. ఒకవేళ లోయర్ సైడ్ ధరల విషయంలో ఏవైనా పొరపాట్లు జరిగితే మార్పులు చేర్పులు చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ఒక ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని సూచించారు.
ఇదే సమయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత కోసం సబ్ రిజిస్ట్రార్ల విచక్షణ అధికారాలకు కత్తెర వేస్తూ, వారికి కేవలం కనీస (మినిమమ్) అధికారాలు మాత్రమే పరిమితం చేసినట్లు మంత్రి వివరించారు. రెవెన్యూ రంగాన్ని అవినీతి రహితంగా మార్చేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అందువల్లే ఇటీవల ఏసీబీ (రాజదీ) ట్రాప్‌లు ఎక్కువగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 3,500 రెవెన్యూ ఫైళ్లను తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే క్లియర్ చేశామని, అలాగే అసెంబ్లీలో పదేళ్లుగా నలుగుతున్న ఫైళ్లను ఆరు నెలల్లోనే పరిష్కరించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును రద్దు చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన మంత్రి, రాబోయే ఏడాదిన్నర కాలంలో 90 శాతం గ్రామాల్లో భూముల సర్వే పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని చెబుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరిగే ఏ నిర్ణయం తీసుకోవడానికైనా తాను వెనకాడనని కుండబద్దలు కొట్టారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లకు రూ.7 వేల కోట్లు చెల్లించామని, పాడి సేకరణ కూడా 90 శాతం పూర్తయిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగిన అసైన్డ్ భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందని, త్వరలోనే అసైన్డ్ భూములపై ఒక సమగ్రమైన నూతన పాలసీని తీసుకువస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## హయత్‌నగర్‌లో పెట్రోల్ ట్యాంకర్ బీభత్సం: విజయవాడ జాతీయ రహదారిపై భారీగా నిలిచిన ట్రాఫిక్

హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ పరిధిలో గురువారం నాడు ఒక పెట్రోల్ ట్యాంకర్ తీవ్ర బీభత్సం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేట్ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలో వేగంగా వచ్చిన పెట్రోల్ ట్యాంకర్ ఒక కారును బలంగా ఢీకొట్టి, అనంతరం జాతీయ రహదారిపై ఒక్కసారిగా పల్టీ కొట్టింది. విజయవాడ నుండి హైదరాబాద్ వచ్చే ప్రధాన మార్గంలో ఈ ఘోర ప్రమాదం జరగడంతో ఆ రూట్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్యాంకర్ పల్టీ కొట్టడం వల్ల అందులోని పెట్రోల్ భారీగా లీక్ అవ్వడం ప్రారంభమైంది, దీంతో ప్రమాద స్థలంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగే అవకాశం ఉందన్న భయంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు పూర్తిగా ధ్వంసం కాగా, వాటిలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే సమయంలో ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్ లోపలే ఇరుక్కుపోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన స్పందించి అక్కడికి చేరుకున్నారు. లీక్ అవుతున్న పెట్రోల్

# కేరళాకు నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి..** పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఏర్పడుతున్న ఎల్‌నినో ప్రభావం జూన్ నెలలో కాస్త బలహీనంగా ఉన్నప్పటికీ, సెప్టెంబర్ నాటికి అది మరింత బలంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు స్పష్టం చేశారు. ఎండల తీవ్రత మధ్య తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ మార్పులు జూన్ నెల ప్రారంభమైనప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత ఇంకా కొనసాగుతూనే ఉంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో రానున్న కొన్ని రోజుల పాటు ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసినప్పటికీ, గురువారం నాడు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి వర్షాలు కురవడంతో ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. హైదరాబాదులో గురువారం ఉదయం నుండి భానుడు పగడ్బందీగా ఎండ దంచికొట్టినప్పటికీ, మధ్యాహ్నానికి ఆకాశం మబ్బులతో నిండిపోయింది. ఒక్కసారిగా కురిసిన చిరుజల్లులతో ఉష్ణోగ్రతలు తగ్గి, నగర వాతావరణం చల్లబడింది. ఎండ తీవ్రత, ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడ్డ వాహనదారులు, ప్రజలు ఈ వర్షంతో రిలీఫ్ పొందారు. కరీంనగర్ నగర కేంద్రంతో పాటు తిమ్మాపూర్, మనుకొండూరు, శంకరపట్నం, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల్లో ఆకాశం మేఘావృతమై ఉరుములతో కూడిన వర్షం కురిసింది. అలాగే మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో వర్షం పడింది. అయితే నిజాంపేట కేంద్రంలోని ఒక ఇంటిపై పిడుగు పడింది కానీ, ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రాణనష్టం తప్పింది.
మరోవైపు దక్షిణ తెలంగాణ, దానిని ఆనుకుని ఉన్న కోస్తాంధ్ర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కూడా వర్షాలు కురిశాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ గణాంకాల ప్రకారం గురువారం సాయంత్రానికి పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంటలో 30.5 మి.మీ., గుంటూరు జిల్లా తాడేపల్లిలో 27.2 మి.మీ., అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 18.5 మి.మీ., విజయనగరం జిల్లా గుర్లలో 14.5 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఈ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శుక్రవారం కూడా పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాలు ఇలా ఉంటే, ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో భానుడి భగభగలు కొనసాగుతూనే ఉన్నాయి. మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో అత్యధికంగా 44.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, నెల్లూరు గూడూరులో 44 డిగ్రీలు, అనకాపల్లి దేవరాపల్లిలో 43.8 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 43.7 డిగ్రీల చొప్పున భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఇండియా కూటమికి భారీ షాక్

**మొదటిపేజీ తరువాయి..** పూర్తిగా బహిష్కరిస్తున్నట్లు డీఎంకే అధికారికంగా ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ పాల్గొనే ఈ భేటీకి తాము హాజరయ్యే ప్రసక్తే లేదంటూ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తమకు తీవ్రమైన ద్రోహం చేసిందని డీఎంకే ఈ సందర్భంగా సంచలన ఆరోపణలు చేసింది. కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరి వల్ల తమ పార్టీ శ్రేణులు తీవ్ర మనస్తాపానికి గురయ్యాయని, అందుకే కార్యకర్తల భావోద్వేగాలను గౌరవిస్తూ ఇండియా కూటమి సమావేశానికి దూరంగా ఉండాలని డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ నిర్ణయించినట్లు ఆ పార్టీ స్పష్టం చేసింది. ఈ అత్యవసర సమావేశానికి రావాలంటూ భాగస్వామ్య పక్షాల నుంచి ఆహ్వానం అందినప్పటికీ, కాంగ్రెస్ ప్రవర్తించిన తీరుపై ఉన్న తీవ్ర ఆగ్రహం కారణంగా తాము వెళ్లడం లేదని, తమ కార్యకర్తలకు జరిగిన ద్రోహాన్ని క్షమించేది లేదని డీఎంకే తేల్చిచెప్పింది.
ఇండియా కూటమి ఏర్పడినప్పటి నుంచి దాని బలోపేతానికి ఎం.కె. స్టాలిన్ అత్యంత కీలక పాత్ర పోషించారని డీఎంకే ఈ సందర్భంగా గుర్తు చేసింది. కూటమి భేటీని బహిష్కరించినప్పటికీ.. నీట్ పరీక్ష విధానం, ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు, వక్ఫ్ చట్టం వంటి అంశాలపై పార్లమెంట్‌లో తమ పోరాటం యథావిధిగా కొనసాగుతుందని డీఎంకే వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఇతర పార్టీలు చేసే పోరాటాలకు తాము బయటి నుంచే మద్దతు ఇస్తామని ప్రకటించింది. ఈ తాజా పరిణామాలతో డీఎంకే - కాంగ్రెస్ మధ్య ఉన్న సుదీర్ఘ బంధంలో వివాదం ముదిరినట్లయింది, అలాగే జాతీయ రాజకీయాల్లో ప్రతిపక్షాల ఐక్యతకు ఇది పెద్ద షాక్‌గా మారింది.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పచ్చ జెండా రంగం సిద్ధం చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ ప్రజల దీర్ఘకాల కల అయిన విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం రక్షణ శాఖకు చెందిన 400 ఎకరాల భూమితో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇవ్వడానికి అంగీకరించిన 1580 ఎకరాల భూ ప్రతిపాదనల లేఖను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కేంద్ర రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ మహంతికి స్వయంగా అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఈ అధికారిక లేఖ పట్ల కేంద్ర ప్రభుత్వం అత్యంత సానుకూలంగా స్పందించింది. దీనితో రక్షణ శాఖ పరిధిలోని భూమి, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే భూమి కలిపి మొత్తం 1980 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌తో పాటు సివిల్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్రం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంపై స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సానుకూలత వ్యక్తంచేసి, ఇందుకు సహకరించిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విమానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8మంది మృతి

**మొదటిపేజీ తరువాయి..** హోటల్‌లో ఉదయం అల్పాహారం తింటున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో వివేక్ అగర్వాల్, ఆయన తల్లి ప్రేమ్ లత, భార్య తర్జని, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియాలతో పాటు మరో ముగ్గురు బంధువులు మరణించారు. ప్రస్తుతం ఆ కుటుంబంలో ఆసుపత్రిలో ఉన్న వృద్ధుడు రాధేశ్యామ్ మాత్రమే ప్రాణాలతో మిగిలారు. మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి భవన నిర్వాహకుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. సదరు భవనం చాలా ఇరుకుగా ఉండటం, లోపలికి వెళ్లడానికి, బయటకు రావడానికి ఒకే ఒక మార్గం ఉండటంతో ప్రమాద సమయంలో బాధితులు తప్పించుకోలేకపోయారు. అలాగే ఆ హోటల్‌కు ప్రభుత్వం 'బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్' పథకం కింద కేవలం 6 గదులకే అనుమతి ఇచ్చింది. కానీ నిర్వాహకులు బేస్మెంట్‌తో కలిపి మొత్తం 25 గదులతో హోటల్‌ను అక్రమంగా నడుపుతున్నట్లు విచారణలో తేలింది. ప్రమాద సమయంలో హోటల్‌లో సుమారు 40 మంది ఉన్నట్లు సమాచారం కాగా, ప్రాణాలు కాపాడుకోవడానికి కొందరు పై అంతస్తుల కిటికీల నుండి దూకడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. మరణించిన వారిలో ఎక్కువ మంది సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా దేశాల నుండి వైద్యం కోసం ఢిల్లీకి వచ్చిన విదేశీయులేనని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

## దేశానికి యువతే ప్రాణం

**మొదటిపేజీ తరువాయి..** ఆ సమయం నుండి, అంటే గత 2005వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు తనను నమ్మి, తన వెన్నంటి నిలిచిన యువత అందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా తెలంగాణ యువరాజ్యం విభాగానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీని స్థాపించిన ఈ 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో కష్టాలను, ఒడిదొడుకులను, పోరాటాలను ఎదుర్కొన్నామని పవన్ పేర్కొన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో జనసేన కార్యకర్తలు ఇప్పుడు ఎంతో అనుభవాన్ని, రాజకీయ పరిణితిని సొంతం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వారు సంస్థాగత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి, క్రియాశీలక రాజకీయాలు నడపడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పూర్తి సిద్ధంగా ఉన్నారని నమ్మకాన్ని వెలిబుచ్చారు.
మారుతున్న కాలంతో పాటు వస్తున్న నూతన భారత్.. ప్రస్తుత 'జెన్-జెడ్' తరం నుండి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్ష్యంగా నిలవబోతోందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. నేటి తరం యువత పాతతరం రాజకీయాలైన బుజ్జగింపులు, వంశపారంపర్యత, కుల మరియు విభజన రాజకీయాలు, ప్రాంతీయ విద్వేషాలతో పూర్తిగా విసిగిపోయిందని ఆయన అన్నారు. ప్రస్తుత యువత కేవలం జవాబుదారీతనంతో కూడిన రాజకీయాలను, ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకుల కోసమే ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేకాకుండా, ప్రపంచ వేదికలపై భారతదేశ కీర్తిని తగ్గించి, దేశాన్ని బలహీనపరిచే వ్యక్తులను యువత ఆదరించదని.. ఒక బలమైన, సుస్థిరమైన, పటిష్ఠమైన నవభారతాన్ని నిర్మించగల సమర్థులైన నాయకత్వాన్నే జెన్‌జెడ్ తరం కోరుకుంటోందని పవన్ కళ్యాణ్ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు

## మానవ అక్రమ రవాణా నిరోధమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** సమర్థవంతంగా నిరోధించేలా ప్రస్తుతం ఉన్న సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్‌ల కోసం ఎలాంటి ప్రత్యేక ప్రామాణిక మార్గదర్శకాలు లేవనే విషయాన్ని అపర్ణా భట్ ఈ సందర్భంగా ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ చట్టంలో క్లినిక్‌ల నియంత్రణకు సంబంధించి అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, అవి కేవలం వైద్య ప్రమాణాలు, మౌలిక వసతుల పర్యవేక్షణకే పరిమితమయ్యాయని, కానీ పిల్లల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నిర్దిష్టమైన ప్రోటోకాల్స్ అందులో లేవని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో చట్టాల్లోని లోపాలను సవరించి, నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె కోర్టుకు ప్రతిపాదించారు. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఒక సమగ్ర విధానాన్ని మరియు కఠినమైన మార్గదర్శకాలను రూపొందించడం సాధ్యమవుతుందని సూచించారు. అమికస్ క్యూరీ చేసిన ఈ ప్రతిపాదనలపై స్పందించిన సుప్రీంకోర్టు, సరోగసీ మరియు ఐవీఎఫ్ కేంద్రాల ద్వారా జరిగే పిల్లల అక్రమ రవాణాను అడ్డుకునే సమగ్ర విధానంపై తన స్పష్టమైన అభిప్రాయాన్ని తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 19వ తేదీకి వాయిదా వేసింది.

# జూన్2న 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ మంజూరు చేస్తామనే హామీ ఏమైంది

- అబద్దాలతో పెన్షన్దారులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- పెన్షన్స్ పంపిణీ కోసం తేదీని ప్రకటించకుంటే ఉద్యమం చేస్తాం
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య

బోధన్/జూన్ 4/(జనసంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ మంజూరు చేస్తామని, జూన్ 2న కొత్తగా 2 లక్షల మందికి పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించి, జూన్ 2 న ఎందుకు పెన్షన్స్ మంజూరు చేయలేదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టి వరమ్మ, కోశాధికారి ఆర్ వెంకటేష్, ఉపాధ్యక్షులు వి ఉపేందర్, సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి శశికల లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యం అడివయ్య మాట్లాడుతూ..2023 డిసెంబర్ నెలలో జరిగిన ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న 11రకాల చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 30 నెలలు అవుతుంది. దరఖాస్తులు చేసిన లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరుగుతున్న స్పందించడం లేదు. 2026 ఫిబ్రవరి నెలలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కొత్తగా 2 లక్షల మందికి చేయూత పెన్షన్స్ జూన్ 2 నాడు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రకటన వలన లక్షలాది మంది చేయూత పెన్షన్స్ కోసం దరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవా కార్యాలయల నుండి సర్టిఫికెట్స్ తీసుకుని దరఖాస్తూ చేసుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నాడు అమలు చేస్తామని చెప్పిన కొత్త పెన్షన్స్ ఎందుకు మంజూరు చేయలేదు.ముఖ్యమంత్రి, మంత్రులు జిల్లాలో అనేక మీటింగ్లలో జూన్ 2న 2 లక్షల మందికి పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రగల్బలు పలికి



చేతులు ఎత్తివేయడం ఎంత వరకు సమంజసం. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తూ పరిపాలన చేయాలనుకోవడం సిగ్గుచేటు.ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు తీసుకోవాలని లేని యెడల ఉద్యమం తప్పధు.రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త పెన్షన్స్ పంపిణీ కోసం వెంటనే తేదీని ప్రకటించాలని డిమాండ్ చేస్తుంది.లేని యెడల జిల్లాలో మంత్రుల పర్యటనలను అడ్డుకోవాలని చేయూత లబ్ధిదారుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన నాయకులు, ఆర్ వెంకటేష్, రాష్ట్ర కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐకెఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలోకి మూడు మాలు, పూనెం కోటన్న ఎన్నిక

ఇల్లందు జూన్ 04 (జన సంఘర్షణ)

అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలోకి ఇల్లందు మండలం కొమరారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మూడు మాలు, మరియు మర్రిగూడెం గ్రామానికి చెందిన పూనెం కోటయ్య (కోటన్న) లు ఎన్నికయ్యారు. జూన్ 3వ తేదీన సారపాకలో జరిగిన ఏఐకెఎంఎస్ జిల్లా మహాసభలలో వీరి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వీరు జిల్లా కమిటీ నేతలుగా ఎన్నిక కావడం పట్ల ఏఐకెఎంఎస్ కొమరారం గ్రామ కార్యదర్శి కామ్రేడ్ కుంజా నర్సయ్య, గ్రామ అధ్యక్షుడు కామ్రేడ్ కాంపాటి ధర్మన్న, న్యూడెమోక్రసీ ఇల్లందు మండల నాయకుడు కామ్రేడ్ జోగా కృష్ణ, ఇర్ప భద్రయ్య, గుగులోత్ బిచ్చ, కుంజా పాపయ్య తదితరులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. కామ్రేడ్ మూడు మాలు గతంలో న్యూడెమోక్రసీ తరపున కొమరారం ఉమ్మడి పంచాయతీకి ఉప సర్పంచ్ గా సేవలందించారు. పోడు భూముల రక్షణ కోసం ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను, అక్రమ కేసులను ఎదుర్కొని జైలు జీవితాన్ని కూడా అనుభవించారు. పోలీస్ నిర్బంధాలను లెక్కచేయకుండా, అతివాద, మితవాద మరియు బూర్జువా పార్టీల దాడులను తట్టుకొని నిలబడ్డారు. న్యూడెమోక్రసీ పార్టీ బలోపేతానికి, విస్తరణకు ఆయన ఎంతో కృషి చేశారు. "రక్త సంబంధం కంటే వర్గ సంబంధమే గొప్పది" అని నమ్మే నిబద్ధత గల నాయకుడు మూడు మాలు అని కొమరారం ప్రజాసంఘాల నేతలు కొనియాడారు. అటువంటి ప్రజాపోరాటాల నేపథ్యం ఉన్న వ్యక్తిని ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీకి ఎంపిక చేయడం సరైన నిర్ణయమని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం మూడు మాలు ఏఐకెఎంఎస్ ఇల్లందు మండల కార్యదర్శిగా, న్యూడెమోక్రసీ పార్టీ కొమరారం గ్రామ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, కుటుంబంలో ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినప్పటికీ, తన సొంత రాజకీయ అనుభవంతో, ప్రజా పోరాటాలతో జిల్లా స్థాయి నాయకుడిగా ఎదగడం గొప్ప విషయమని కొమరారం కార్యదర్శి గుగులోత్ దేవా అన్నారు. మూడు మాలు రాజకీయాల్లో మరిన్ని ఉన్నత




శిఖరాలను అధిరోహించాలని, రైతాంగ ఉద్యమాలను ముందుండి నడిపిస్తూ ప్రభుత్వంపై ప్రశ్నించే గొప్ప నేతగా ఎదగాలని రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ మోతిలాల్ ఆకాంక్షిస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పురోగతిపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

- కాంక్రీట్ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు

నారాయణపేట/జున్4/(జన సంఘర్షణ)

మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం, భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీల పనుల పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్‌ను పరిశీలించి, వివరాలను అధికారులను అడిగి తెలుకున్నారు. అవసరమైన కొన్ని సూచనలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి గురువారం బెంగుళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా మక్తల్ చేరుకున్న ముఖ్యమంత్రి మొదటగా మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న పనులను వివరించే ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎత్తిపోతల ప్రాజెక్టు ప్యాకేజీ –1 సైట్ వద్దకు చేరుకుని అక్కడ పనులను పరిశీలించారు. ప్యాకేజీ –1లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో పాటు కర్నాటక మాజీ మంత్రి ఎన్ఎస్ బోసెరాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.





# రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ లక్ష్మీ ఆకుల




ఇల్లందు జూన్ 04 (జన సంఘర్షణ)

పట్టణానికి చెందిన వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, వీబీసీసీ యూత్ సహకారంతో జూన్ 14న సీఈఆర్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించనున్న తెలుగు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్‌ను ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకురాలు డాక్టర్ లక్ష్మీ ఆకుల ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువతలోని కళా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో తోడ్పడతాయని, విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లోనూ పిల్లలు రాణించాలని పిలుపునిచ్చారు. బటర్‌ఫ్లై స్పెషల్ వింగ్స్, రిగ్వేదం స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అధినేతగా, ఆంకాలజీ పరిశోధకురాలిగా సేవలందిస్తున్న డాక్టర్ లక్ష్మీ ఆకుల.. అకాడమీ నిర్వాహకులు కదారి వెంకటేష్, సాయి మాస్టర్‌ల కృషిని అభినందించారు. ఇరు రాష్ట్రాల కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఈ కార్యక్రమంలో టచ్ స్టూడియో అధినేత రాకేష్ రెడ్డి, మీరా, షబ్బీర్, రాజేష్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అడవుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహణ



కోటగిరి/జూన్ 4/(జన సంఘర్షణ)

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో అడవుల ప్రాముఖ్యత విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవి అధికారులు టంశీ సురేష్, నాగార్జున, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ పుప్పాల చిన్న గంగారాం, వార్డ్ మెంబర్లు కోటగిరి సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయిన ప్రజలకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలి

- యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుతో ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా

జన సంఘర్షణ 4-6-2026



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ మోజ 1228 లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటలో భాగంగా గత నవంబర్‌లో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చిన విధంగా స్థలం, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ఈరోజు అశ్వరావుపేట పట్టణ కేంద్రంలో జరిగిన సిపిఐ మండల, పట్టణ నాయకుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా అన్నారు. ఆ ప్రాంతంలో దాదాపు 5,6 సంవత్సరాలు గా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు గుడిసెలు,రేకుల షెడ్డు లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తూ వచ్చినారు. ఆ ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కూలు ఏర్పాటులో భాగంగా నివాసం కోల్పోవడం జరిగింది.వారు ప్రస్తుతం ఇళ్లు లేక నానా అవస్థలు పడుతూ వస్తున్నారు. గతంలో నివాసం కోల్పోయిన వారికి ప్రభుత్వం వారు సర్వే నిర్వహించడం జరిగింది. సర్వే వివరాలను జిల్లా కలెక్టర్ వారికి పంపడం జరిగింది.వారికి తక్షణమే స్థలం, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారితో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సంభాషించడం జరిగింది. వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ విషయమై జిల్లా కార్యదర్శికి నిర్వాసిత కుటుంబాల వివరాలతో కూడిన జాబితాతో పాటు, మెమోరాండంను సిపిఐ అశ్వరావుపేట మండల, పట్టణ నాయకులు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, అశ్వరావుపేట సిపిఐ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో యాక్సిడెంట్.. పంచాయతీ అధికారి మృతి..

కామారెడ్డి/జూన్ 4/( జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా దోమకొండ సంగమేశ్వర వాసి కొమ్ము మహేశ్వర్ వయసు (30) రోడ్డు ప్రమాదంలో మరణించాడని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఆయన బిచ్కుంద గ్రామం పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్నరన్నరు. గురువారం ఆయన సంగమేశ్వర గ్రామం నుంచి కామారెడ్డికి బైక్ పై వస్తుండగా భారీ వర్షం నడుమ కృష్ణా మందిర్ సమీపంలో ఒక గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీ కొట్టిందన్నారు. మహేష్ ఘటన స్థలంలోనే చనిపోయాడు.

# కామారెడ్డి: పిడుగు పడి ఒకరి మృతి

కామారెడ్డి జిల్లా భిక్నూర్/జూన్ 4/(జన సంఘర్షణ)





కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పిడుగు పడి ఒకడు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మధ్యాహ్నం నుంచి పెద్ద ఎత్తున ఈదుర్గాలులో మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామ శివారులో గల డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో పిడుగు పడడంతో బీబీపేట మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడీ వివరాలు తెలియాల్సిఉంది.

# మాకెవ్వరు అడిగేది లేదు అంతా మా ఇష్టమే అధికారులే మా చేతుల్లో

- చీత్తా ఫోర్స్ అధికారులు ఎక్కడ.......
- ఏదో ఇరిగేషన్ పేరు చెప్పుకొని పరిమిషన్ ఉందంటూ ఇటుక కాబట్టి వెంచర్ రైస్ మిల్ తరలింపు ఇదంతా ఇరిగేషన్ అధికారులకు తెలువదా ఇరిగేషన్ డి మీరు ఏం చేస్తున్నారు మీ సంబంధించిన అధికారులు మామూలు మత్తులో మంగుతున్నారు. రాత్రి. పట్టపగలే అందరి కల్లు గంతలు కట్టి విచ్చలివిడిగా , ఇసుక ,మట్టి ,మొరం, అక్రమ రవాణా..

బాన్సువాడ ప్రతినిధి/జూన్ 4/(జన సంఘర్షణ)





బాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంతో పాటు, కోటగిరి, ఉమ్మడి ,మండలాలు పలుచోట్ల ఏతోండ తిరుమలాపూర్, చైతన్ నగర్, జిల్లపల్లి ఫారం, వాడితోపాటు బీర్పూర్, మండలాలలో , ఇసుక, మొరం, చెరువు నల్ల మట్టి అక్రమ రవాణా కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. ప్రస్తుతం నూతనంగా చీతా ఫోర్స్ అధికారులు వేట మొదలుపెట్టారు. కానీ నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంతో పాటు కోటగిరి, పోతంగల్, బీర్కూర్ మండలాల్లో రాత్రి వేళల్లో జోరుగా అక్రమంగా ఇసుక, మొరం, మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతున్న చీతా ఫోర్స్ అధికారులు ఇక్కడ కన్నెత్తి కూడా చూడడం లేదనె ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రుద్రూర్ మండల కేంద్రంలో కూడా చీతా పోర్, అధికారులు దాడులు నిర్వహిసే అకమ మొరం, ఇసుకమట్టి మాఫియా దారుల ఆగడాలను అరికట్టవచ్చని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇసుక, మొరం, మట్టి మాఫియా దారులు అధికారుల అండ దండలతో రోజుకు రోజుకు మితిమీరి పోతున్నారని, మాకెవరులే అన్న చందంగా మారింది వీరి వ్యవహార శైలి. కావున చీతా ఫోర్స్ అధికారులు వెంటనే స్పందించి రుద్రూర్ మండల కేంద్రంలో అక్రమంగా మొరం, ఇసుక, మట్టి రవాణాపై దాడులు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
శుక్రవారం 05 జూన్ 2026

# రైతుల అభివృద్ధికి ఎఫ్‌పీఓలు కీలకం...

- ఎఫ్‌పీఓల ద్వారా రైతులకు మరిన్ని అవకాశాలు జిల్లా అధికారి మల్యాల శివాని...
- కోహెడ మార్కెట్ యార్డులో రైతులకు అవగాహన సదస్సు...
- సభ్యత్వం పొందిన రైతులకు త్వరలో సర్టిఫికెట్లు...

సిద్దిపేట జిల్లా: జూన్ 05 హుస్నాబాద్ (జనసంఘర్షణ )

నియోజకవర్గం / కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలొ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్.పీ.ఓ రైతు ఉత్పత్తి దారుల సంఘం అధికారి మల్యాల శివాని ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతుల ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సు కోసం ఎఫ్.పీ.ఓలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రైతులు సంఘటితంగా ముందుకు వస్తే వ్యవసాయ రంగంలో మరింత లాభాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఎఫ్‌పీఓ సభ్యత్వం కోసం రూ.2,000 చెల్లించి సభ్యత్వం పొందిన రైతులకు ప్రభుత్వం త్వరలోనే మరో రూ.2,000 జోడించి సంబంధిత సర్టిఫికెట్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు తమకు ఆసక్తి ఉన్న వ్యాపారాలు, అనుబంధ ఉపాధి రంగాల గురించి ఎఫ్‌పీఓలకు తెలియజేయాలని కోరారు. రైతుల అవసరాలు, ఆసక్తులకు అనుగుణంగా వ్యాపార కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ వ్యాపారాల ద్వారా వచ్చే లాభాలు ఆయా



రైతు సంఘాలకే చేరుతాయని వివరించారు. రైతులు వ్యవసాయంతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులు, నిల్వ, మార్కెటింగ్ వంటి రంగాల్లో భాగస్వాములైతే మరింత ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, శిక్షణా కార్యక్రమాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పిడిశెట్టి రాజు, వార్డు సభ్యులు గాజుల అనంత, భూమయ్య, మల్లయ్య, శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ దానబోయిన రమేష్, జంగోని చందు పలువురు రైతులు,ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్...
- జూన్ 4, 6, 8, 10 తేదీల్లో 532 గ్రామపంచాయతీల్లో సభలు..
- మొదటి రోజు 136 గ్రామాల్లో విజయవంతంగా నిర్వహణ...
- గొట్టుముక్కుల గ్రామసభకు హాజరైన కలెక్టర్; 'జయ జయహే తెలంగాణ' గీతంతో ప్రారంభం..

కామారెడ్డి జిల్లా. దోమకొండ జూన్ 04 (జన సంఘర్షణ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 532 గ్రామపంచాయతీలలో విడతల వారీగా ప్రత్యేక గ్రామసభల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు జూన్ 4, 6, 8, 10 తేదీలలో గ్రామసభలు నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గురువారం (జూన్ 4న) జిల్లాలోని 136 గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలను విజయవంతంగా నిర్వహించారు. దోమకొండ మండలంలోని గొట్టుముక్కుల గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభను రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'తో ఘనంగా




ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు, వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచడం మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పరిశుభ్రత ద్వారానే వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026: గ్రామపంచాయతీలు ఈ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలి. ప్రజలు తమ ఇళ్లలోనే చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందించాలి. గ్రీన్ బుట్ట: తడి వ్యర్థాలు, బ్లూ బుట్ట:పొడి వ్యర్థాలు, రెడ్ బుట్ట:శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్ట: ప్రత్యేక వ్యర్థాలు, రైతులకు పంటల మార్పిడి సూచన: సంప్రదాయ పంటలతో పాటు పంటల మార్పిడిని అలవాటు చేసుకొని, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ లాభదాయక పంటల సాగు వైపు రైతులు అడుగులు వేయాలి. ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన లబ్ధిదారులను ఈ గ్రామసభల ద్వారానే పారదర్శకంగా గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. విద్య మరియు ఓటర్ల సవరణ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు 'బడిబాట' కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. అలాగే, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని (-2026) విజయవంతం చేయాలి. ఈ గ్రామసభలో తాగునీటి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, ప్రజా భాగస్వామ్యం, పరిశుభ్రత లక్ష్యాలతో జరుగుతున్న ఈ ప్రత్యేక గ్రామసభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి (ఎఫ్ డి ఓ), జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ), హార్టికల్చర్ అధికారి, డివిజన్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ), గ్రామ సర్పంచ్, మండల స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

- గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు
- పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్, జూన్ 04 :

మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ, వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. మోపాల్ మండలం న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో సర్పంచ్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన గ్రామ సభకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున, తదనుగుణంగా అనుకూలమైన పంటలను ఎంచుకోవాలని రైతులకు హితవు పలికారు. పంట మార్పిడి విధానాలను అవలంభించాలని, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు, విత్తనాలను వినియోగించాలని సూచించారు. ఎక్కడైనా నాసిరకం, నకిలీ ఎరువులు, విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీల కోసం పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. కాగా, మోతాదుకు మించి ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడవద్దని, పర్యావరణానికి హాని చేకూర్చే విధంగా వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని రైతులకు సూచించారు. దీనివల్ల కాలుష్యం వ్యాపిస్తూ భావి తరాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు రూ. 5వేలు మొదలుకుని రూ. 25వేల వరకు జరిమానా విధించే అవకాశాలు ఉంటాయని సూచించారు. పర్యావరణ సమతుల్యత, పచ్చదనాన్ని పెంపొందించేందుకు గాను విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

పారదర్శకమైన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఇంటికి వచ్చే బీ.ఎల్.ఓలకు తగిన వివరాలు అందించాలని సూచించారు. చెరువుల శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, కబ్జాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పన్నులను సకాలంలో చెల్లిస్తూ, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని హితవు పలికారు.

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ, నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా






ఉండాలని, మత్తు పదార్థాలు, దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. గ్రామ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్, నిజామాబాద్ ఏ.సీ.పీ ప్రకాష్, డీ.ఎల్.పీ.ఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రాములు నాయక్, తహసిల్దార్ రేఖ, మండల వ్యవసాయ అధికారి జాదవ్ హీరా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిచ్పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

- రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్

నిజాంబాద్ జిల్లా. డిచ్ పల్లి. జూన్ 4 ( జన సంఘర్షణ )



ఈ రోజు మధ్యాహ్నం సుమారు 3:20 గంటల సమయంలో రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ (TG 16 A 6637) పై కామారెడ్డి వైపు నుంచి జక్రాన్ పల్లి వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో డిచ్పల్లి మండలం పరిధిలోని NH-44 పై నిజామాబాద్ వైపు ఉన్న మలుపు వద్ద వారి ముందుగా వెళ్తున్న ఫోర్డ్ కారు (AP 28 BW 8888)ను తప్పించబోయే ప్రయత్నంలో వెనుక వైపు నుండి వచ్చిన లారీ ఢీ కొని, అట్టి లారీ ఈ ఇద్దరి మీద నుండి వెళ్లిన్నది. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటనపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సంఘటన స్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్న కమిషనర్, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను సమీక్షించారు. అనంతరం జాతీయ రహదారి అధికారులు, రవాణా శాఖ అధికారులు మరియు పోలీసు అధికారులతో మాట్లాడి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం , ప్రమాదకర మలుపుల వద్ద రిఫ్లెక్టర్లు, సైన్‌బోర్డులు, స్పీడ్ నియంత్రణ సూచికలు ఏర్పాటు చేయడం, రాత్రి సమయంలో వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా వెలుతురు సదుపాయాలు కల్పించడం, అతివేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సురక్షిత ప్రయాణానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిజామాబాదు ఏసిపి ప్రకాష్, డిచ్పల్లి సిఐ వినోద్, డిచిపల్లి ఎస్.ఐ ఆరిఫ్ సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డిలో బీఆర్ఎస్ జోష్..

- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు...

కామారెడ్డి జిల్లా జూన్ 04 (జన సంఘర్షణ)



ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు విస్తృతస్థాయి సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. కార్యకర్తల అపూర్వ స్పందన, పార్టీ పట్ల ఉన్న అంకితభావం సమావేశాన్ని విజయవంతం చేయడమే కాకుండా కామారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలం, ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని మరోసారి స్పష్టంచేసింది. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అండదండలతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతూ తిరిగి ప్రజాసేవలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతోందని ఈ సమావేశం చాటిచెప్పింది. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.

## జాతీయ జెండాను అవమానించిన వారిని వెంటనే శిక్షించాలి

కోటగిరి/ జూన్ 4/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా, వర్ని కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు అందరు కలిసి జాతీయ జెండా రూపంలో కేకును తయారు చేపించి మన దేశ జాతీయ జెండను అవమాన పరుస్తూ కేక్ కటింగ్ చేయడం జరిగింది. దేశ అవునత్యాన్ని దెబ్బతీసే విధంగా, చేసిందే కాకుండా, జాతీయ జెండాని పార్టీ జండగ, వక్రీకరిస్తూ, సోషల్ మీడియాలో, వాళ్ళ స్టేటస్ లల్లో పోస్టులు పెట్టుకొని దేశాన్ని హేళన చేయడం దేశ పౌరులందరికీ బాధను కలిగించింది. దేశద్రోహానికి పాల్పడినటువంటి వీరందరి పైన, దేశద్రోహం కేసులు నమోదు చేసి, భవిష్యత్తులో ఇలాంటి తప్పులు ఎవ్వరు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోటగిరి బిజెపి మండల అధ్యక్షుడు యముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షుడు హరికృష్ణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోటగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన దమ్మన్నపేట విద్యార్థి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం జూన్ 04 (జన సంఘర్షణ)



దమ్మన్నపేట గ్రామానికి చెందిన కూచన రాజేందర్, స్వప్న దంపతుల కుమారుడు కూచన గణేష్ జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ కనబరిచాడు. ఓబీసీ విభాగంలో 904వ ర్యాంకు సాధించి గ్రామానికి, కుటుంబానికి గర్వకారణంగా నిలిచాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. చిన్నప్పటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ వచ్చిన గణేష్ పదో తరగతిలో 10 జీపీఏ సాధించాడు. అనంతరం ఇంటర్మీడియట్‌లో 980 మార్కులు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించాడు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలన్న లక్ష్యంతో కృషి చేసిన గణేష్, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకు సాధించడం ద్వారా తన కలను సాకారం చేసుకునే దిశగా ముందడుగు వేశాడు. గణేష్ విజయంపై గ్రామస్థులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియ జేశారు. అతని విజయం గ్రామంలోని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# మేరా దేశ్ మహాన్ నమస్కారం

◆ **ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ ఎగ్జామ్‌లో మన బీర్కూర్/ నశ్రుల్లబద్ మండలం యువకులు సెలక్ట్ అయినా వారికి ఘనంగా సన్మానం**



బీర్కూర్/జూన్ 4/(జనసంఘర్షణ)
బీర్బూర్ మండల కేంద్రంలో 2026 కొన్నిరోజుల క్రితం జరిగిన ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ ఎగ్జామ్ లో మన బీర్కూర్/ నశ్రుల్లబద్ మండలం యువకులు సెలక్ట్ అవ్వడం జరిగింది. తనబుద్ధి రణవీర్ యాదవ్ S% తనబుది లింగమయ్య (భైరపూర్), పురం పవన్ S% పురం గంగారాం (మీర్జాపూర్), పుట్ట వినయ్ కుమార్ S% పుట్ట నారాయణ (మిర్జాపూర్), వోట్లం వెంకట్ అజయ్ కుమార్ S% మొగులయ్య (మల్లాపూర్), కవిటి సాయి కుమార్ S% కవిటి హన్మాండ్లు (నేమ్లి). వీరికి అభినందనలు తెలుపుతూ బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్ లయన్స్ సీనియర్ సభ్యులు మేకల విఠల్, రషిద్, లయన్ సాయి కృష్ణ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్..




జగిత్యాల జిల్లా/జూన్ 4/(జన సంఘర్షణ)
కొడిమ్యాల మండల కేంద్రంలో ఫారెస్ట్ కార్యాలయంలో :రూ.80 వేల లంచం తీసుకుంటూ ఎఫ్ఆర్ఓ మొయినొద్దీన్ వట్టుబాట్టబడ్డాడు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని ఫారెస్ట్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.80 వేల లంచం తీసుకుంటుండగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) మొయినొద్దీన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. ఫిర్యాదు మేరకు పక్కా ప్రణాళికతో వల పన్నిన ఏసీబీ అధికారులు, లంచం స్వీకరిస్తున్న సమయంలోనే అధికారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో కొడిమ్యాల ఫారెస్ట్ శాఖలో కలకలం రేగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మండలం జూన్ 04 (జన సంఘర్షణ)
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వీరాభిమాని గురుజాల గ్రామానికి చెందిన కీ,,శే,మంచిక సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా సాయికుమార్ నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల అధ్యక్షుడు కత్తి కిరణ్, గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బస్టాండ్ ఆవరణలో...

◆ **దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సైబర్ నేరాలపై అవగాహన**




బాన్సువాడ జూన్ 04( జన సంఘర్షణ )
హెల్మెట్ ఉపయోగంపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఆదేశానుసారం పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమ బాన్సాడ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సూచన మేరకు సైబర్ నేరాల టోల్ ఫ్రీ నం 1930 ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దని, అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని మహిళలకు రక్షణగా షి టీమ్ ఉంది షి టీమ్ టోల్ ఫ్రీ నం:8712686094 అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని, వేసవి కాలంలో దొంగ తనాలపై తగు జాగ్రతలు తీసుకువాలని, చిన్న పిల్లలు సెలవుల సందర్భంగా ఈతలకు పోయి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యక్రమం చేయనైనది. పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్, రామంచ తిరుపతి, శేషరావు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రభాకర్, సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సీతరామమ్మా, హెచ్‌జి శైలజ, బాన్సాడ షి టీమ్ సభ్యులు, డబ్ల్యూ డబ్ల్యూ పిసి. పార్వతి వే వివిధ ప్రాంతాలకు వేళ్ళు ప్రయాణికులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రోటరీ క్లబ్..




◆ **కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్సుల పంపిణీ..**

కామారెడ్డి జిల్లా జూన్ 04 (జన సంఘర్షణ)
రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురికి కుట్టు మిషన్లు, నలుగురికి గ్యాస్ ఐరన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, అవసరమైన వారికి కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్సులు అందజేశారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సామాజిక బాధ్యతగా మహిళలు, విద్యార్థులు, వికలాంగులకు అండగా నిలుస్తుందని, వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.
సారాంశం: రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురికి కుట్టు మిషన్లు, నలుగురికి గ్యాస్ ఐరన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
కామారెడ్డి రోటరీ క్లబ్: కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్సుల పంపిణీ
రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఆరుగురికి కుట్టు మిషన్లు, నలుగురికి గ్యాస్ ఐరన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో భాగంగా, అవసరమైన వారికి కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్సులు అందజేశారు. ఈ పరికరాలు లబ్ధిదారుల జీవనోపాధిని మెరుగుపరచడంలో సహాయపడతాయని భావిస్తున్నారు.రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సామాజిక బాధ్యతగా మహిళలు, విద్యార్థులు, వికలాంగులకు అండగా నిలుస్తుందని, వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ఆ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన అభివర్ణించారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్ మాట్లాడుతూ.. క్లబ్ యొక్క నిరంతర సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలను చేపట్టే యోచనలో ఉన్నామని వెల్లడించారు. కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్సులు అందుకున్న లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సహాయం తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ప్రపంచ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఖమ్మం జిల్లా యువ శాస్త్రవేత్త

◆ **చిన్న తండా నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన డాక్టర్ వాంకడోత్ ప్రవీణ్ కుమార్**

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ)
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం వెంకటయ్య తండాకు చెందిన ప్రముఖ ఆహార శాస్త్రవేత్త డాక్టర్ వాంకడోత్ ప్రవీణ్ కుమార్ ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలలో టాప్ 2 శాతం జాబితాలో స్థానం సంపాదించి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచారు. డాక్టర్ ప్రవీణ్ కుమార్ 2023 నుంచి 2025 వరకు చండీగఢ్ విశ్వవిద్యాలయంలో ఆహార పరిశోధన శాస్త్రవేత్తగా పనిచేస్తూ ఆహార శాస్త్ర రంగంలో అనేక నాణ్యమైన పరిశోధనలు నిర్వహించారు. ఈ కాలంలో ఆయన అంతర్జాతీయ స్థాయి పరిశోధనా వ్యాసాలను ప్రచురించి విద్యా, పరిశోధనా రంగాల్లో విశేష గుర్తింపు పొందారు. ప్రస్తుతం వెల్లూరు సాంకేతిక విద్యా సంస్థలో పరిశోధన, బోధనా రంగాల్లో సేవలందిస్తున్నారు. ఆయన పరిశోధనలు విద్యాసంస్థల ప్రతిష్ఠను పెంచడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ గుర్తింపు వ్యక్తిగత విజయమే కాకుండా ఆయా విద్యాసంస్థల పరిశోధనా నాణ్యతను ప్రపంచానికి చాటిచెప్పే గౌరవంగా భావిస్తారు. ఇలాంటి విజయాలు విద్యాసంస్థల అంతర్జాతీయ గుర్తింపును పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయి. ఒక చిన్న తండాలో జన్మించి కృషి, పట్టుదల, అంకితభావంతో ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తల జాబితాలో చోటు సంపాదించడం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామీణ నేపథ్యం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా




ప్రజలు, సింగరేణి మండల వాసులు, వెంకటయ్య తండా గ్రామస్తులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న తండా నుంచి ప్రపంచ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల జాబితా వరకు చేరుకోవడం అసాధారణ విజయమని, డాక్టర్ వాంకడోత్ ప్రవీణ్ కుమార్ మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి..

◆ **తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలిలి..**
◆ **ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
◆ **విసికె విముక్త చిరుతల పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ డిమాండ్**

భూపాల్ పల్లి జిల్లా జూన్ 04 (జన సంఘర్షణ)
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ కూడా ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా వ్యవస్థ పై చర్చలు జరపకపోవడం ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం ఇది పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేయడమే అవుతుంది అని వి సి క యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ అన్నారు ఆయన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వ హాస్టల్లో ఎన్నో సమస్యలతో ఆ ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల కోసం ఎదురుచూపులు చూస్తుందన్నారు. ఈ నెలలో విద్యాసంస్థలు మొదలు కాబోతున్నాయి ఇప్పటివరకు కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా బాధాకరమని చెప్పి పత్రికా ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ విద్యార్థుల సమస్యల కోసం చర్చలు జరిపేందుకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని. వి సి కె యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ అన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బ్రాంచీలు ఎక్కువైపోతున్నాయని పేద విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయల్లో డబ్బులు వసూలు చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చెలరేగిపోతున్నాయి. కావున వెంటనే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించి ఒక పటిష్టమైన నిర్ణయం తీసుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థను



కాపాడాలని ఈ సందర్భంగా కోరుతున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గాంధీభవన్‌లో షబ్బీర్ అలీపై మల్లు రవికి కామారెడ్డి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు....

◆ **గాంధీభవన్‌లో షబ్బీర్ అలీపై మల్లు రవికి కామారెడ్డి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు..**
◆ **పార్టీ బలోపేతాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపణ..**
◆ **మున్సిపల్ ఎన్నికల అక్రమాలపై లిఖితపూర్వక వినతి...**
◆ **సానుకూలంగా స్పందించి, విచారణ జరుపుతామని హామీ ఇచ్చిన క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి...**



కామారెడ్డి జిల్లా జూన్ 04(జన సంరక్షణ)
కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టి.పి.సి.సి. క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవికి కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నేతలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిళ్ళ అంజయ్య కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఆధ్వర్యంలో, టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వర్గీయులు ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. మాజీ మంత్రి, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వ్యవహార శైలి వల్ల కామారెడ్డిలో పార్టీ తీవ్రంగా నష్టపోతోందని, గ్రూపు తగాదాలకు ఆయన ఆజ్యం పోస్తున్నారని నేతలు ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సహకరించని వైనం: గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుండి అప్పటి పీసీసీ అధ్యక్షులు,ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ చేసిన సమయంలో, షబ్బీర్ అలీ వర్గం పార్టీ గెలుపు కోసం పనిచేయలేదని నేతలు ఆరోపించారు. షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నుండి పోటీ చేసినప్పటికీ, కామారెడ్డిలో ఉన్న ఆయన అనుచరులు రేవంత్ రెడ్డి విజయానికి పూర్తిగా నిరాకరించారని, ఆ కారణంగానే అక్కడ రేవంత్ రెడ్డి ఓటమి పాలుకావాల్సి వచ్చిందని ఇది బహిరంగ సత్యమని వివరించారు. ఆ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ఇంచార్జిగా వ్యవహరించి ప్రచారం నిర్వహిస్తే, షబ్బీర్ అలీ అనుచరులు మాత్రం ప్రచారానికి దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాలు – పార్టీ బలోపేతానికి విఘాతం:షబ్బీర్ అలీ 1989 ఎన్నికల నుండి నిరంతరాయంగా పోటీ చేస్తూ వస్తున్నారని, అయితే స్థానికంగా పార్టీ బలోపేతం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం పలు అక్రమాలకు పాల్పడ్డారని, కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్లు రవి కి విన్నవించారు. మల్లు రవి సానుకూల స్పందన: కామారెడ్డి నేతలు సమర్పించిన ఫిర్యాదుపై తెలంగాణ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి సానుకూలంగా స్పందించారు. కామారెడ్డిలో జరిగిన సంఘటనలు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు మరియు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భావి తరాలకు నష్టం వాటిల్లకుండా బాధ్యతగా వ్యవహరించాలి

- సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాల నియంత్రణ కట్టడి చేయవచ్చు
- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండవలెను
- మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- గ్రామ సభలో పాల్గొన్న పోలీస్ కమీషనర్

నిజామాబాద్/జూన్ 4/(జన సంఘర్షణ)
మన భావి తరాలకు నష్టం జరుగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ కమీషనర్ హితవు పలికారు. సమాజం కోసం మనం ఏం చేస్తున్నాం అన్నది ప్రతి ఒక్కరు గుర్తెరిగి బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో గురువారం గ్రామ, వార్డు సభలకు శ్రీకారం చుట్టారు. మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యాల్ కల్ లో గ్రామ సచివాలయం ప్రాంగణంలో జరిగిన గ్రామ సభకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. శాంతియుత వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు సత్వర అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. నేరాల నియంత్రణకు ఉపకరిస్తూ , నేరాలు జరిగిన సందర్భాలలో నిందితుల ఆచూకి తెలుసుకునేందుకు ఉపకరించే సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , సైబర్ నేరగాళ్ల నుండి ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వారికి సంబంధించిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ సంబంధించిన అధికారికి సంప్రదించగలరు. లేదా వారికి విలేజ్ పోలీసు ఆఫీసర్ నంబర్ అయిన ఇవ్వగలరు. మత్తు పదార్థాలు , దురలవాట్లకు యువత దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకుని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం కృషి చేయాలన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని , ప్రజలకు భద్రతా కల్పించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా సమాయత్తంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్థులకు వివరించడంతో పాటు, ప్రత్యేక




ఓటరు సవరణ ప్రక్రియకు సహకరించడం, పంటల మార్పిడి, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించాల్సిన ఆవశ్యకత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భజలాల పెంపుదల, తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు , నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ నిజామాబాద్ సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ముగుపాల్ ఎస్సై జెడ్. సుస్మిత, సర్పంచ్ చంద్రకళ, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోతంగల్ మండల కేంద్రంలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసి దిగ్విజయం

- చేసిన ప్రతి ఒక్క సనాతన హిందూ ధర్మ ఆత్మ బంధువులందరికీ శుభాకాంక్షలు ..








పోతంగల్ మండల/జూన్ 4/(జన సంఘర్షణ)
పోతంగల్ మండల కేంద్రంలో జరిగిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసి దిగ్విజయం చేసిన ప్రతి ఒక్క సనాతన హిందూ ధర్మ ఆత్మ బంధువులందరికీ శుభాకాంక్షలు, శుభాభివందనాలు,ధన్యవాదములు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఎటువంటి ధర్మకార్యము జరిగినా తమకు తాముగా స్వచ్ఛందంగా కుటుంబ సమేతంగా కార్యక్రమాల్లో పాల్గొని హిందూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పనిచేద్దాం, సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రపంచానికిచాటుదాం.... చాటుదాం.ఐక్యమత్యమే మహాబలంధర్మో రక్షతి రక్షితః ఇకనుంచి హిందూ ధర్మ సంప్రదాయం ఏ ప్రోగ్రాం అయినా విజయవంతం చేసుకోవాలని హిందూ బంధువులు కోరుకుంటున్నారు.

# జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు అక్రిడేషన్ కార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం/, జూన్ 4: /(జన సంఘర్షణ,)
జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం కలెక్టర్ ఛాంబర్లో అక్రిడేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను అభినందించిన కలెక్టర్, మీడియా ప్రతినిధులు ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అక్రిడేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. అర్హత పొందిన మీడియా ప్రతినిధులకు శుక్రవారం నుంచి జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అక్రిడేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత జర్నలిస్టులు నిర్ణీత సమయంలో కార్యాలయానికి వచ్చి తమ అక్రిడేషన్ కార్డులను స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ఒక ప్రధాన స్తంభమని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో మీడియా ప్రతినిధులు విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టులు తమ వృత్తి నిబద్ధతను కొనసాగిస్తూ నిష్పాక్షికంగా, బాధ్యతాయుతంగా సమాచారాన్ని ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. అక్రిడేషన్ కార్డులు జర్నలిస్టులకు అధికారిక గుర్తింపుతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాలు, ఇతర అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలను కల్పిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ గుర్తింపు లభించడం జర్నలిస్టుల వృత్తిపరమైన సేవలకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి అజ్గర్ హుస్సేన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సమాచార, పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# (05.06.26) రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ షెడ్యూల్ వివరాలు

హైదరాబాద్/జూన్ 4/(జన సంఘర్షణ)
హైదరాబాద్ ఉదయం 7:30 గంటలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనీ కృష్ణకాంత్ పార్క్‌లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:00 గంటలకు సిద్దిపేట ఐటీ టవర్‌కు ఎదురుగా గల మర్పడగా అర్బన్ పార్క్‌లో నిర్వహించే అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు కరీంనగర్ పట్టణంలో డీర్ పార్క్‌లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.



# జిల్లాకు గంజాయి టెస్టింగ్ కిట్స్..

- డి - అడిక్షన్ ద్వారా గంజాయి తాగేవారిలో మార్పు తీసుకొస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు.

మహబూబాబాద్ జిల్లా/జూన్ 4/(జన సంఘర్షణ)
మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటోందని ఆయన ప్రకటించారు. ఈ ఆశయ సాధన కోసం ఆశ పడకూడదని పేర్కొన్నాను.




# అధిక వడ్డీ ఆశ చూపి రూ.11 కోట్లకు కుచ్చుటోపి..

- రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటిని ముట్టడించిన రైతులు!

సూర్యాపేట జిల్లా కోదాడ/జూన్ 4/(జన సంఘర్షణ)
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం శ్రీరంగాపురం గ్రామంలో ఇరిగిల్ల జితేంద్ర రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి రైతులను టార్గెట్ చేశాడు. తాను చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే, మార్కెట్ రేటు కంటే చాలా ఎక్కువ మొత్తంలో అధిక వడ్డీ ఇస్తానని నమ్మబలికాడు. అంతేకాకుండా సకాలంలో అసలు, వడ్డీలను ఎలాంటి ఇబ్బంది లేకుండా తిరిగి చెల్లిస్తానని గట్టిగా హామీ ఇచ్చాడు. స్థానికంగా ఉండే వ్యాపారే కావడంతో అతని మాటలను నిజమని నమ్మిన శ్రీరంగాపురం గ్రామానికి చెందిన సుమారు 60 మంది రైతులు.. తాము కష్టపడి దాచుకున్న సొమ్మును, పంటల ద్వారా వచ్చిన ఆదాయాన్ని నమ్మి అతని చేతిలో పెట్టారు. ఇలా అందరి దగ్గరి నుంచి కలిపి దాదాపు రూ.11 కోట్ల భారీ మొత్తాన్ని జితేంద్ర రెడ్డి వడ్డీకి వసూలు చేశాడు. డబ్బులు తీసుకున్న మొదట్లో బాగానే ఉన్నా.. ఆ తర్వాత అసలు రంగు బయటపడింది. చాలా కాలంగా రైతులకు వడ్డీలు చెల్లించడం మానేశాడు. దీంతో అనుమానం వచ్చిన రైతులు తమ డబ్బులు తమకు ఇచ్చేయాలని ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించారు. ఈ క్రమంలో రైతులకు అండగా నిలవాల్సిన సదరు వ్యాపారి, ముందస్తు ప్లాన్‌తో అన్నదాతలకు కోలుకోలేని షాక్ ఇచ్చాడు. తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, ఏడాది వరకు ఎవరికీ పైసా కూడా తిరిగి ఇవ్వలేనంటూ ఏకంగా కోర్టు నుంచి రైతులకు లీగల్ నోటీసులు పంపించాడు. కోర్టు నోటీసులు చూసిన రైతులు.. తాము దారుణంగా మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు. న్యాయంగా రావలసిన తమ సొమ్మును ఇవ్వకుండా కోర్టు నోటీసులతో బెదిరించాలని చూడటంతో అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపోయామని గ్రహించిన బాధితులంతా ఏకమై కోదాడలోని సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటిని ముట్టడించారు. న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ జితేంద్ర రెడ్డి ఇంటి ముందే టెంట్లు వేసి, బైఠాయించి ఆందోళనకు దిగారు. కష్టపడి సంపాదించిన డబ్బులు పోవడంతో మహిళా రైతులు, వృద్ధులు కన్నీరుమున్నీరవుతూ ధర్నాలో కూర్చున్నారు. తమకు న్యాయం చేయాలని, తమ సొమ్మును వెంటనే తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.బాధిత రైతులు ఇళ్ల ముందే బైఠాయించడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమకు రావాల్సిన రూ.11 కోట్ల అప్పును పూర్తిగా చెల్లించే వరకు ఈ ధర్నాను విరమించే ప్రసక్తే లేదని రైతులు తెగేసి చెప్పారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల నుంచి వివరాలు సేకరించి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. నమ్మి డబ్బులు ఇస్తే కోర్టు నోటీసులతో ముంచేయడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని, తమ డబ్బులు తమకు దక్కేలా చూడాలని కోరుతున్నారు.



# విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

- పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలి
- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు



కామారెడ్డి జిల్లా జూన్ 04 (జన సంఘర్షణ)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులను పూర్తి చేసుకున్నప్పటికీ వారి యొక్క సర్టిఫికెట్లను కళాశాలల నుండి విద్యార్థులు తీసుకోలేనటువంటి దుస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు తెలియజేశారు. కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని,విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నదని గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే అనుసరించడం సరికాదని అన్నారు.వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకపోతే విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు టి సిద్ధమవుతుందని తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగులను మోసం చేసినందుకే టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని మరొకసారి అదే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి తప్పదని అన్నారు.


# మీకోసం మేమున్నాం దాతలు సహకారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల, జూన్ 04(జనసంఘర్షణ):
చర్ల ,లక్ష్మీ కాలనీకి చెందిన మేడిపల్లి వెంకటలక్ష్మి 39, భర్త మోహనరావు తాపీమేస్త్రీ గత 10 నెలలుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో పోరాటం చేస్తున్నది... కూలీ పనికి వెళ్తే గానీ పూట గడవని కుటుంబ పరిస్థితుల మధ్య, ఓ మహమ్మారి వ్యాధితో, ప్రాణాల కోసం ఆరాటపడుతూ, ఆర్థిక సహాయం కోసం మీకోసం మేమున్నాం టీం ను ఆశ్రయించడంతో, ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 21,000 రూపాయలను చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు వల్లె శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ, పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు అవలీలగా గట్టెక్కుతారని. ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ ఔదార్యాన్ని చూపెట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, కవ్వాల రాము, బీవీ ప్రతాప్, సయ్యద్ మున్నా, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు ఎత్తోండ గ్రామానికి ఎమ్మెల్యే రాక






ఎత్తోండ/జూన్ 4/(జన సంఘర్షణ)
05/06/2026 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు మన ప్రియతమా నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎత్తొండ గ్రామానికి విచ్చేస్తున్నారు. కావున ఉమ్మడి కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్, పాక్స్ మాజీ చైర్మన్లు, ఆయా గ్రామ సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,అభిమానులు, ఎత్తొండ గ్రామ పెద్దలు అందరూ రాగలరనీ మా యొక్క మనవి ఎత్తోండ గ్రామ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ పేర్కొన్నారు.

## అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు



/జూన్ 4/(జన సంఘర్షణ)
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా వైద్యాఆరోగ్య శాఖ డీఎంహెచ్ఓ అధికారులు 'ప్రియాంక' క్లినిక్, భారతి క్లినిక్ లను సీజ్ చేశారు. ఆర్మూర్ డివిజన్ -తెలంగాణ రాష్ట్ర:ది నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న 'ప్రియాంక' క్లినిక్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ అధికారులు సీజ్ .. ఇక నుంచి ఎక్కడైనా అనుమతి లేని హాస్పిటల్ ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# 2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం




హైదరాబాద్ గాంధీభవన్/జూన్ 4/(జన సంఘర్షణ)
ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతూ, సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని కాంగ్రెస్ నాయకత్వం విశ్వసిస్తోంది. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత సన్నబియ్యం, కుటుంబ జీవిత బీమా, విద్య, వైద్యం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్న ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకుంటోంది.2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం. వచ్చే ఎన్నికల్లో 100కి పైగా స్థానాలు గెలిచి మరింత బలమైన ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికే ప్రజల ఆశీర్వాదం లభిస్తుంది.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**-మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్కు వినతిపత్రం అందజేసిన పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్**

ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కాప్రా,హెచ్బీ కాలనీ,మల్లాపూర్,నాచారం డివిజన్లలో పెండింగ్లో ఉన్న రహదారులు,వర్షపు నీటి కాలువలు,పార్కుల అభివృద్ధి,కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం,తాగునీటి సౌకర్యాల వంటి మౌలిక వసతుల పనుల వివరాలను కమిషనర్కు అందజేశారు.కాప్రా సర్కిల్లో అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాళ్లు అందుబాటులో లేవని పేర్కొన్నారు.కృష్ణానగర్, సింధూర్ కాలనీ, శ్రీ శివసాయి నగర్, లక్ష్మీనగర్, సాకేత్ కాలనీ,హనుమాన్పూర్ కాలనీ, నిర్మలా నగర్, గెలీలియో నగర్, ఏఎస్రావునగర్, జీఆర్ రెడ్డి నగర్, పంచవటి కాలనీ, రాజీవ్ నగర్, అశోక్ నగర్, మంగాపురం కాలనీ, చాణక్యపురి, దత్తాత్రేయ నగర్, రాంరెడ్డి నగర్, హనుమాన్ నగర్, సంస్కృతి హిల్స్ కాలనీ, రాఘవేంద్ర నగర్, హెచ్ఎంటీ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రైన్లు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, అంజిరెడ్డి, హెచ్ఆర్ మోహన్, సాయి గౌడ్, విఠల్ నాయక్, ఉపేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, నూతులకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జలమండలి ఈడీకి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్**

నాచారం డివిజన్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి అధికారులను కోరారు. ఈ మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి ఈడీ పంకజను కలిసి వినతిపత్రం సమర్పించారు.నాచారం డివిజన్లో ఇప్పటికే అనేక డ్రైనేజీ సమస్యలను పరిష్కరించినప్పటికీ, మరికొన్ని ప్రాంతాల్లో సమస్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కొత్త డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తే మిగిలిన సమస్యలు కూడా పూర్తిగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన రహదారి నిర్మాణ పనులు నిలిచిపోయాయని ఈడీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ పనులను వేగవంతం చేసి, పెండింగ్లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు.ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల బస్తాల లోడు కోసం పడిగాపులు.!

**పైసలిస్తేనే లోడ్ చేస్తాం.!**

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు.!**




**ఇల్లంతకుంట:**

ప్రస్తుతం వేసవి కల పంట కోసిన తర్వాత ధాన్యమును అమ్ముకునే క్రమంలో రైతులు ఐకెపి సెంటర్లలో తమ వరి ధాన్యమును పోసి, తూకం వేసి బస్తాలను లోడ్ చేయుట కొరకు రోజుల తరబడి పడిగాపులు కాసే పరిస్థితి. రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం,వంతడుపుల గ్రామంలోని ఐకెపి సెంటర్లో కళ్లగట్టినట్టు కనిపిస్తుంది. ఇక్కడ రైతులు తమ బస్తాలు లోడింగ్ చేయాలంటే బస్తాకు నాలుగు రూపాయలు చెల్లించాల్సిందే.! అని కరాకండిగా చెప్పుతూ, డబ్బులు చెల్లించిన వారి బస్తాలనే ముందుగా లోడింగ్ చేస్తూ, డబ్బులు ఇవ్వని వారి బస్తాలను రోజుల తరబడి కలం వద్దనే ఉంచుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి కల్లాలలో తూకం వేసిన బస్తాలు ఉండడం వలన వాటికి చెదలు పట్టే అవకాశాలు ఉన్నాయని, ఎండలో ధాన్యం బరువు కూడా తగ్గిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.దీనిపైన ఐకెపి నిర్వహణ కొనసాగించే అధికారులు రజిత, మల్లారెడ్డి, పద్మ సైతం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వారిని వివరణ కోరితే మీ దిక్కున చోట చెప్పుకో! అని కూడా విషయమును దాటవేస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా పై విషయం పై స్థానిక ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసే క్రమంలో ఎమ్మార్వో కూడా స్పందించడం లేదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యా సంస్థల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలుకే

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఐపిఎస్**

**వరంగల్ బ్యూరో :**

వ్యాపారస్తులు ఎవరైనా పాఠశాల,కళాశాల, ఇతర విద్యా సంస్థల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జైలు జీవితం తప్పదని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.మరి కొన్ని రోజుల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు రీఓపెనింగ్కు సిద్ధమవుతున్నాయి.అయితే, స్కూళ్లు,కాలేజీల పరిసరాల్లోని పాన్ షాపులు, ఇతర దుకాణాలు స్టూడెంట్లను చెడు అలవాట్ల వైపు మళ్లిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.గుట్కా, సిగరెట్లు తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించడం ద్వారా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడే ప్రమాదం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల వమేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహి స్తున్నారు. మైనర్లు, స్కూల్



స్టూడెంట్లకు గుట్కా, సిగరెట్లు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకుండా విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, ఇతర దుకాణాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూళ్లు, కాలేజీల పరిసరాలను టొబాకో ఫ్రీ జోన్లుగా మార్చేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకొనేందుకు సిద్ధమాయ్యారు. ఇందులో భాగం విద్యా సంస్థ పరిసరాల్లో పోగాకు ఉత్పత్తులను నిషేధమని తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత మనందరిపై వుందని ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా విద్యా సంస్థ పరిసరాల్లో పోగాకు విక్రయాలు నిషేదించబడ్డాయని ఎవరైనా విద్యా సంస్థల వద్ద విక్రయాలపాల్పడితే సిగరెట్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ - 2003 యాక్ట్ క్రింద చర్యలు తీసుకోబడుతాయని, అలాగే మైనర్లకు కూడా పోగాకు ఉత్పత్తులు విక్రయిస్తే జస్టిస్ జువైనల్ యాక్ట్ 2015 యాక్ట్ 77 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైన విద్యా సంస్థల వద్ద పోగాకు ఉత్పత్తులను విక్రయిస్తే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, సిసిఆర్ బి ఏసీపీ డేవిడ్ రాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సుజాత, ఏ.ఎస్.ఐ రాజేందర్ ప్రసాద్ పాల్గొన్నారు,

# నాలా బాధితులకు అండగా పరమేశ్వర్ రెడ్డి

**-బాధితులతో కలిసి ఎంఎంసీ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ ఇంచార్జ్**

**-ఏ ఒక్కరికీ నష్టం లేకుండా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేస్తామని హామీ**

**ఉప్పల్**

ఉప్పల్లో నాలా అభివృద్ధి పనుల కారణంగా ఆందోళన చెందుతున్న బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అండగా నిలిచారు. బాధితులతో కలిసి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వారి సమస్యలను వివరించి, ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కావేరి నగర్ నుంచి నల్లచెరువు వరకు నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్లాన్ (ఎస్ఎన్డీపీ) కింద రూ.18 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో కావేరి నగర్, న్యూ భారత్ నగర్, హనుమాన్ నగర్, సౌత్ స్వరూప్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.తమ ఇళ్లు, ఆస్తులు కోల్పోయే పరిస్థితి వస్తుందనే భయంతో కాలనీవాసులు పరమేశ్వర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఆయన వెంటనే ప్రభుత్వ అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి బాధితులతో కలిసి కమిషనర్ను కలిశారు.ఎస్ఎన్డీపీ పనుల వల్ల ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చూడాలని, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి ప్రజల ఆస్తులను కాపాడాలని కమిషనర్ను కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నాలా అభివృద్ధి పనుల్లో ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు అవసరమే అయినప్పటికీ ప్రజల ఇళ్లు, ఆస్తులకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్, కావేరి నగర్, నార్త్ స్వరూప్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, న్యూ భారత్ నగర్ ప్రాంతాలకు చెందిన కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులపై పవన్ కళ్యాణ్ విషం చిమ్మడం మానుకోవాలి

**- బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**-కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను యువత తిప్పికొట్టాలి:**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**

**హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల కమ్యూనిస్టు పార్టీలపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ అజ్ఞానానికి, అవకాశవాదానికి నిదర్శనమని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రజల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్రను అవమానించేలా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, దేశవ్యాప్తంగా ఉన్న వామపక్ష కార్యకర్తలు, కార్మికులు, రైతులు, యువతకు పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ధర్మేంద్ర మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం పోరాటాలు సాగించాయని గుర్తు చేశారు.భూసంస్కరణలు, కార్మిక హక్కులు, కనీస వేతనాలు, ఎనిమిది గంటల పనిదినం, విద్యా హక్కు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో కమ్యూనిస్టు ఉద్యమాల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. అలాంటి ఉద్యమాలను విమర్శించే ముందు వాటి చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల కోసం జైలు శిక్షలు అనుభవించి, ప్రాణత్యాగాలు చేసిన వేలాది మంది కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తల త్యాగాలను ఒక రాజకీయ సభలో చేసిన వ్యాఖ్యలతో చెరిపి వేయడం సాధ్యం కాదన్నారు.కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు ప్రజలు, ముఖ్యంగా యువత అంగీకరించబోదని స్పష్టం చేశారు.ప్రస్తుతం దేశంలో యువత నిరుద్యోగ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, లక్షలాది ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాకుండా ఉన్నాయని ధర్మేంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, విద్య ఖరీదై పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు గిట్టుబాటు ధరల కోసం పోరాడుతుండగా, కార్మికులు తమ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తున్నారని గుర్తు చేశారు.ఇలాంటి కీలక ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన సమయంలో పవన్ కళ్యాణ్ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నంగా కమ్యూనిస్టులపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ లబ్ధి కోసం చరిత్రపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు.2019 ఎన్నికల సమయంలో కమ్యూనిస్టు పార్టీలతో కలిసి రాజకీయంగా ప్రయాణించిన పవన్ కళ్యాణ్, నేడు అదే పార్టీలను విమర్శించడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని ధర్మేంద్ర వ్యాఖ్యానించారు. ఎన్నికల అవసరాలకు అనుగుణంగా సిద్ధాంతాలు మార్చుకోవడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు సంస్థలకు విక్రయిస్తూ, యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధానాలకు మద్దతు ఇచ్చే వారు కమ్యూనిస్టులను విమర్శించడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రజల కోసం పోరాడే శక్తులపై దాడులు చేయడం ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చలేరని స్పష్టం చేశారు.అందువల్ల కమ్యూనిస్టు ఉద్యమాలపై చేసిన అవమానకర వ్యాఖ్యలను పవన్ కళ్యాణ్ వెంటనే ఉపసంహరించుకుని దేశ ప్రజలకు, వామపక్ష ఉద్యమాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ధర్మేంద్ర తెలిపారు. ప్రజా సమస్యలపై చర్చించలేని వారు చరిత్రపై దాడులు చేయడం మానుకోవాలని, కమ్యూనిస్టు ఉద్యమాలపై ఎలాంటి దుష్ప్రచారం జరిగినా యువత తిప్పికొడుతుందని హెచ్చరించారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ :**

రాష్ట్ర శాసనసభ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వికారాబాద్కు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్కు పుష్పగుచ్ఛం అందజేసి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని అభినందనలు తెలిపారు.నాయకులు స్పీకర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ ప్రైమరీ అడ్మిషన్స్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ విద్యా చందన



**అన్నపురెడ్డిపల్లి :**
అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుం ట ప్రాథమిక పాఠశాలలో నూత నంగా ప్రవేశ పెట్టిన ప్రీ ప్రైమరీ (పూర్వ ప్రాథమిక) తరగతులలో అడ్మిషన్ ప్రక్రియను ప్రారం భించారు. బడిబాట కార్యక్ర మం లో భాగంగా బూరుగూడెం చెందిన షైక్ అబ్దుల్లా కుమారుడు జుబేర్ కు ప్రీ ప్రైమరీ లో అడ్మిషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్చాలని, ప్రభుత్వం ఉచితంగా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. మండల విద్యాశాఖధికారి మాట్లాడుతూ అన్నదేవం, రాజపురం, ఎర్రగుంట ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం ప్రీ ప్రైమరీ తరగతులు నడుపుటకు ప్రభుత్వ అనుమతి లభించినదని తెలియజేసారు. త్వరలోనే ఆ పాఠశాలలలో విద్యవాలంటీర్లను, ఆయాలను నియ మించడం జరుగుతుందని తెలిపా రు. బడిబాట కార్యక్రమం లో పెద్దిరెడ్డి గూడెం సర్పంచ్ సున్నం నాగ భూషణం, ఎర్ర గుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వసుంధర, రాజపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారావత్ రమేష్, ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయులు శాంత కుమారి, సుశీల, విద్యార్థి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్లో ఎస్టీఎఫ్ డీ టీమ్ దాడి..
## గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు స్వాధీనం

**నిందితుడి అరెస్ట్ - రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ స్వాధీనం**

**- విశాఖపట్నానికి చెందిన వ్యక్తిపై కూడా కేసు నమోదు**



**కూకట్ పల్లి :**
మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ పరిధిలోని జయ భారతి నగర్ కాలనీలో ఎస్టీఎఫ్ డీ టీమ్ నిర్వహిం చిన ప్రత్యేక తనిఖీ లలో గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు పట్టుబ డ్డాయి. మాద కద్రవ్యాల అక్రమ రవాణాపై కొనసా గుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా విజేత సూపర్ మార్కెట్ సమీప ప్రాంతంలో చేపట్టిన తనిఖీల్లో ఈ కేసును పోలీసులు వెలికితీశారు. పోలీసుల సమాచారం మేరకు, గురు సుమంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి 200 గ్రాముల గంజాయితో పాటు 8 కెన్నాబిస్ టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నిందితుడు ఉపయోగిస్తున్న రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్సైకిల్ను కూడా అధికారులు సీజ్ చేశారు. దర్యాప్తులో భాగంగా విశాఖపట్నం ప్రాంతానికి చెందిన సాయి కృష్ణంరాజు అనే వ్యక్తి గురు సుమంత్కు గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లను సరఫరా చేస్తున్నట్లు సమాచారం లభించిందని ఎస్టీఎఫ్ సీఐ నాగరాజు వెల్లడించారు. ఈ మేరకు అతనిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, కెన్నాబిస్ టాబ్లెట్లు, రాయల్ ఎన్ఫీల్డ్ బైక్తో పాటు నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం కూకట్పల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ నాగరాజు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసా గుతాయని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్కు అభినందనల వెల్లువ

**-- స్పీక్ సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**- పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తామని ఆశాభావం**



**కూకట్ పల్లి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కమ్మ కార్పొరేషన్ చైర్మన్గా నియమించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ కి అభినందనల వెల్లువ కొనసాగుతోంది. వివిధ సామాజిక, రాజకీయ, కుల సంఘాల ప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లో విజయ వంతం కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఖైరతాబాద్లోని విశ్వేశ్వరయ్య భవన్లో సొసైటీ ఫర్ పొలిటికల్ ఎంపవర్మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్ సంస్థ ఆధ్వర్యంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తో పాటు వైస్ చైర్మన్ పరుచూరి మురళి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అన్నే సత్యనారాయణ, డాక్టర్ గోపాలం విద్యాసాగర్, అట్టేపల్లి రామప్రభు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కార్పొరేషన్ను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోందన్నారు. బండి రమేష్ వంటి ప్రజా సేవా దృక్పథం కలిగిన నాయకుడికి చైర్మన్ పదవి దక్కడం సంతోషకరమని పేర్కొన్నారు.కమ్మ కార్పొరేషన్ ద్వారా సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటారని కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ సంఘాల ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక సహాయం వంటి అంశాల్లో కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని వారు కోరారు. తనకు అందించిన సన్మానానికి స్పందించిన బండి రమేష్, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సమాజంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళీకృష్ణ, సాయిబాబా చౌదరి,

## భగాయత్లో ఎంఎంసీ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి సన్నాహాలు

**-నేడు నిర్మాణ స్థల పరిశీలన,మీడియా సమావేశం**

**-కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపు**

**ఉప్పల్**
ఉప్పల్ భగాయత్లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి శుక్రవారం ఉదయం నిర్మాణ స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. నగర అభివృద్ధి అన్ని ప్రాంతాలకు సమానంగా



చేరేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిం చిందన్నారు. అందులో భాగంగానే జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించగా, వాటిలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఒకటిగా ఏర్పాటైం దన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకా రంతో ప్రభుత్వ పెద్దలను ఒప్పించి ఉప్పల్ భగాయత్లో ఎంఎంసీ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. ఇది ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ నెల 7న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఎంసీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం జరగనుం దని తెలిపారు. దీనికి ముందుగా జూన్ 5న ఉదయం 8 గంటలకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడనున్నట్లు వెల్లడించారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతి నిధులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ భవనం నిర్మాణంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు ఉప్పల్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కోహీర్ అడవుల్లో డ్రగ్స్ ల్యాబ్ గుట్టు రట్టు

**జహీరాబాద్**
కోహీర్ మండలంలోని పీచేర్యాగడి కొత్త తండా-- శేఖాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో బయటపడిన డ్రగ్స్ తయారీ కేంద్రం వ్యవహారం ఇప్పుడు స్థానికంగా సంచలనంగా మారింది. మహారాష్ట్రలో ఇటీవల అరెస్టయిన ఒక డ్రగ్స్ ముఠా సభ్యుడి విచారణలో వెల్లడైన కీలక సమాచారం మేరకు, మహారాష్ట్ర పోలీసులు మే 31న ఈ ప్రాంతంలో మెరుపు దాడులు నిర్వహించారు. నిశ్శబ్దంగా ఉన్న అటవీ సరిహద్దులో డ్రగ్స్ తయారీ కోసం జరుగుతున్న ఈ అసాంఘిక కార్యకలాపాలను చూసి పోలీసులు సైతం ఆశ్చర్యపోయారు. చట్టవిరుద్ధంగా ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూమిని కొనుగోలు చేసిన ఆ ముఠా, బయటి ప్రపంచానికి ఏమాత్రం అనుమానం రాకుండా పక్కా ప్రణాళికతో వ్యవహ రించింది. అడవి ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని, అక్కడ భారీ ప్రహరీ గోడలు నిర్మించి, లోపల గదులను ఏర్పాటు చేసి డ్రగ్స్ తయారీకి అవసరమైన ల్యాబ్ను సిద్ధం చేసుకున్నారు. మెఫెడ్రోన్ వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను తయారు చేయడానికి కావాల్సిన పరికరాలను, ముడి సరుకులను అక్కడ నిల్వ చేసినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల దాడుల సమయంలో ఆ ప్రదేశంలో ఎలాంటి రసాయనాలు లేదా మత్తు పదార్థాలు లభించకపోవడం గమనార్హం. బహుశా పోలీసులు వచ్చేలోపే ముఠా సభ్యులు వాటిని తరలించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. అయితే, అక్కడ లభ్యమైన అత్యాధునిక ల్యాబ్ పరికరాలు, సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకుని మహారాష్ట్రకు తరలించారు. అటవీ భూములను అక్రమంగా ఆక్రమించి, ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయడంపై అధికారులు తీవ్రస్థాయిలో దృష్టి సారించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. స్థానిక అటవీ ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కూడా అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ప్రధాన లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**చండ్రుగొండ**
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చండ్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మార్చి 6వ తేదీ నుండి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేయబడుతోందని తెలిపారు. గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేసే సమర్థవంతమైన వేదికలని అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు . రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని



రైతులు పంట మార్పిడి విధానాలను అనుసరించాలని, వ్యవసాయ శాఖ సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంటల దిగుబడులు పెరిగేలా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అలవాటు ప్రతి కుటుంబం అలవరుచుకోవాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐఆర్ను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను జాబితా నుండి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి, గ్రామంలోని విద్యుత్ అదనపు లైన్లు , అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి కి ఆర్వో వాటర్ ప్లాంట్ ఎర్పాటు వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై స్పందించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, డి ఆర్ డి ఓ విద్యా చందన, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నంభోజనం-నాణ్యతగా పెట్టండి

**-ఎంఈఓ లు వాసుదేవన్. మధుసూదన్ రెడ్డి**

**పూతలపట్టు మే 4 :**
మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు నాణ్యతగా పెట్టాలని పూతలపట్టు మండల విద్యాశాఖ అధికారులు వాసుదేవన్. మధుసూదన్ రెడ్డి తెలిపారు. గురువారం పూతలపట్టు ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం తయారు చేసే పూతలపట్టు మండలవంట వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ప్రభుత్వం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి భోజనం చేసే విధంగా చూసుకోవాలన్నారు. కోడిగుడ్లు కూడా బాగా ఉడికించి పిల్లలకు పెట్టాలన్నారు. అలాగే వంట తయారు చేసే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ



సందర్భంగా వంటలు చేసే మహిళలు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్నామని మాకు ఇచ్చే జీతభత్యాలను పెంచాలని వారు కోరారు. వంటలు చేసుకొచ్చిన వారివంటలను పాఠశాలలవారిగా పోటీలు నిర్వహించి నాణ్యతగా చేసుకుని వచ్చిన వంటలకు బహుమతులు అందించి వారిని ప్రోత్సహించారు

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co